కుక్కల దాడిలో జింక మృతి

పూడూరు, ఏప్రిల్ 30 : కుక్కల దాడిలో ఓ జింక మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. పూడూరు మండలం, దామగుడం దేవాలయం సమీపంలోని అడవిలో వందల సంఖ్యలో జింకలు ఉన్నాయి. వేసవి కాలం కావడంతో జింకలు అడవిలోని దామగుండం దేవాలయంలోని కోనేరు వద్ద తాగునీటి కోసం వస్తువుంటాయి. అయితే..తరచుగా అడవిలోని జింకలను కుక్కలు వేటాడి చంపడం జరుగుతుంది. బుధవారం ఉదయం గ్రామస్తులు దేవాలయం ప్రాంతానికి వెళ్తుండగా కుక్కల దాడిలో మృతి చెందిన జింక కనిపించింది. గతంలో కుక్కల దాడిలో అనేక జింకలు, ఇతర వన్యప్రాణులు మృతి చెందడం, ఫారెస్ట్ అధికారులు రావడం చూడడం సర్వసాధారణం అయిందని స్థానికులు విమర్శిస్తున్నారు.. ఇప్పటికైన ఫారెస్ట్ అధికారులు దామగుండం అడవిలోని జింకలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

విద్యుత్ షాక్‌తో 9 మేకలు..

విద్యుత్ షాక్‌తో 9 మేకలు మృతి చెందిన ఘటన పూడూరు మండలం చీలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం....మంగళవారం సాయంత్రం కురిసిన వర్షంతో పాటు తీవ్ర ఈదురు గాలులు వీయడంతో కరెంట్ వైర్లు తెగిపడ్డాయి. దీంతో ఇంటి సమీపంలోని కొట్టంలో ఉన్న 9 మేకలకు షాక్ తగిలి మృతి చెందాయి. మేకల మృతితో సుమారుగా రూ.1లక్ష వరకు నష్టం వాటిలినట్లు రైతు రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మృతి చెందిన మేకలకు ఆర్థిక సహాయం అందజేయాలని రైతు కోరారు.

వాహనం ఢీకొని ఒకరు మృతి

కులకచర్ల, ఏప్రిల్ 30 : గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. కులకచర్ల పోలీసుల వివరాల ప్రకారం ..చౌడాపూర్ మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన కన్నె నర్సయ్య(70), అంజిలయ్యలు చౌడాపూర్‌లో జరిగే పెళ్లికి హాజరై.. తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తున్నారు. మక్తవెంకటాపూర్ గ్రామ సమీపంలోకి రాగానే బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. వారిద్దరికి తీవ్ర గాయాలు కాగా మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నర్సయ్య మృతి చెందాడు.

వరి కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు కల్పించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 30 : రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత అధికారులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ అంశాలపై జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్, అధికారులు మాట్లాడుతూ.... జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు కావలసిన తాడిపత్రిలు, సంచులు, తేమ యంత్రాలను ఏర్పాటు చేయాలని అధికారుల సూచించారు. కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వర్తించని వారిని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రైస్ మిల్లర్ల వద్ద బ్యాంకు గ్యారంటీలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు అనంతరం అనుకున్న సమయంలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, డీఆర్డీఓ శ్రీనివాస్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజస్, వ్యవసాయ శాఖ ఏడీఏ స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్లు, అధికారులు

పదవీ విరమణ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

వికారాబాద్, ఏప్రిల్ 30 : ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందుతున్న షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, యువజన క్రీడల అధికారి హనుమంతరావు, యాలాల్ తహసీల్దార్ అంజయ్య లకు జిల్లా యంత్రాంగం తరపున పదవీ విరమణ ఆత్మీయ సన్మానం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలకు సేవ చేసే అదృష్టం ప్రతి ఒక్కరికి రాదని, ఆ అదృష్టం ప్రభుత్వ ఉద్యోగులకు రావడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, డీబీసీడబ్ల్యూఓ ఉపేందర్, డీఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డీపీఓ జయసుధ, డీఈఓ రేణుకా దేవి లతో పాటు వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంత రం వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.

జిల్లా అదనపు పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పదవీ విరమణ

వికారాబాద్, ఏప్రిల్ 30 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జి పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న చండీశ్వరి బుధవారం పదవీ విరమణ పొందారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బుచ్చి బాబుల చేతుల మీదుగా పదవీ విరమణ పత్రం పొం దారు. ఈ సందర్భంగా చం డీశ్వరి మాట్లాడుతూ .. 40 సంవత్సరాల పాటు వైద్య ఆరోగ్యశాఖలో పని చేశానని ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని జిల్లా ఆసుపత్రి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 30 సంవత్సరాల పాటు పనిచేశానన్నారు. దాదాపు లక్ష వరకు ప్రసవాలు చేశానని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో గత రెండు సంవత్సరాల నుంచి పనిచేస్తున్నానని, ఈ కాలంలో తనను ప్రోత్సహించిన అధికారులకు , ఇతరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏఎస్ఐ హాషంకు ఘన వీడ్కోలు

వికారాబాద్, ఏప్రిల్ 30 : వికారాబాద్ ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా ఎండి హాషం విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు సుదీర్ఘ సేవలు అందించారని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందుతున్న ఎండి హాషంకు ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎండి హాషం పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా ప్రస్థానం ప్రారంభించి, హెడ్ కానిస్టేబుల్ , ఏఎస్ఐ గా పదోన్నతులు పొందారన్నారు. మొత్తం 41 సంవత్సరాల 7 నెలల సుదీర్ఘ కాలం పాటు ఆయన పోలీస్ శాఖకు నిబద్ధతతో విశేష సేవలందించారని కొనియాడారు.

ఔత్సాహికులను ప్రోత్సహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్, ఏప్రిల్ 30: వ్యాపారాలు చేసేందుకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో నూతన ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, పీఏసీఎస్ కంప్యూటరైజేషన్, నూతన పెట్రోల్ పంపులు, ఎల్పీజి, మత్స్య సంఘాలు, డెయిరీ ఫాంలు, గోదాముల ఏర్పాటు , తదితర అంశాలపై జిల్లా సహకార అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్‌తో కలిసి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు వివిధ రంగాల్లో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో రైతుల అవసరాలకు అనుగుణంగా అదనంగా ప్రాథమిక వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొత్త పెట్రోల్ పంపులు, ఇప్పటికే ఉన్న పెట్రోల్ పంపుల మార్పిడిపై దృష్టి సారించాలన్నారు. జన ఔషధి కేంద్రాలు, కిసాన్ సమృద్ధి కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి నాగార్జున, నాబార్డ్ డీడీఎం అఖిల్ పున్న, జిల్లా సెంట్రల్ బ్యాంక్ సీఈఓ సుబ్రమణ్యం, జిల్లా పశు సంవర్ధక అధికారి సదానందం, వ్యవసాయ అధికారి పద్మావతి పాల్గొన్నారు.

దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

నవాబుపేట,ఏప్రిల్30: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు జేయకుండా రాజకీయ పబ్బం గడుపుతూ ప్రజలను మోసం చేస్తుందని బీఆర్ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు అంతమోళ్ల దయాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ముభారక్ పూర్ గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఎన్ని అమలుజేశారు.. వా టితో లబ్ధిపొందిన వారు ఎందరు అని బహిరంగంగా చెప్పే దమ్ము కాంగ్రెస్ నాయకులకు ఉందా అని మండల కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి విమర్శలు చేశా రు. మొన్న వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నవాబుపేట మండలం నుంచి భారీ సంఖ్యలో జనం తరలి రావడాన్ని చూసి మండల కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

బీఆర్ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి


బసవేశ్వర జయంతి ఉత్సవంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తదితరులు

లింగ వివక్షతను రూపుమాపడానికి కృషి చేసిన

అభ్యుదయవాది బసవేశ్వరుడు

రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఏప్రిల్ 30 : లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. బుధవారం మహాత్మ బసవేశ్వర 892 వ జయంతోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది మహాత్మ బసవేశ్వరుడని కొనియాడారు. కులం లేదు, మతం లేదు, అందరం సమానమే అని నినదించిన వ్యక్తి బసవేశ్వరుడని తెలిపారు. మనుషులందరూ ఒక్కటే, కులాలు లేవు, ఉప కులాలు లేవు అని చాటాడు. బసవేశ్వరుడి ఆధ్వర్యంలో ఆనాడే కులాంతర వివాహాలు జరిగాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్, బార్‌అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు

వికారాబాద్, ఏప్రిల్ 30 : సమాజ అభివృద్ధికి, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు మహాత్మ బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మ బసవేశ్వర 892వ జయంతిని వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరితో కలిసి జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మూఢనమ్మకాలపైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అన్నారు. కార్యక్రమంలో డీబీసీడబ్ల్యూఓ ఉపేందర్, డీఆర్డీఓ శ్రీనివాస్, డీటీడీఓ కమలాకర్ రెడ్డి, డీఎస్ హెచ్ఓ సత్తా ర్, డీఎస్సీ డబ్ల్యూఓ మల్లేశం, డీవైఎస్ఓ హన్మంతరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

- తాండూరు : ఆర్థిక అసమానతలను తొలగించి సాంఘిక దురాచారాలను నిర్మూలించిన వీరశైవుల ఆరాధ్యదైవం, తత్వవేత్త బసవేశ్వరుడి జయంతి వేడుకలు బుధవారం తాండూరు నియోజకవర్గంలో వైభవంగా జరిగాయి. తాండూరులో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి రాజకీయ పార్టీల నేతలు, వీరశైవులు పూలమాలలు వేసి పూజలు చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, బీసీ సంఘం నేతలు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి పూజలు చేశారు.
- వికారాబాద్ : మహాత్మ బసవేశ్వర జయంతి సంద ర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎమ్మార్పీ చౌరస్తాలోని బసవేశ్వరుడి విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పూలమాలలు వేశారు. కార్యక్రమం లో పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపాల్‌ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సురేశ్, అశోక్, నర్సింహులు, పాండు, మల్లికార్జున్, గిరీశ్, సుభాన్‌రెడ్డి, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.
- పరిగి : పరిగి పట్టణంలో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి.. పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రవి కుమార్, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

కొడంగల్ మండల పరిధిలో 78.7శాతం ఉత్తీర్ణత

కొడంగల్, ఏప్రిల్ 30 : పది పరీక్షా ఫలితాల్లో గురుకుల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. కొడంగల్ మండల పరిధిలో గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థి మొదటి స్థానంలో నిలిచారు. బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని మొత్తం 7 ప్రభుత్వ పాఠశాలల్లో 474మంది విద్యార్థులు పరీక్ష రాయగా 373 మంది పాసై 78.7శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రాంరెడ్డి తెలిపారు. పట్టణం లోని జిల్లా పరిషత్ బాలిక పాఠశాల నుంచి అశ్విని (523), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రారంలో రాహుల్ (525) మార్కులు సాధించారు. ఎంజేపీ గురుకులంలో 39 మంది విద్యార్థులకు 38 మంది, ట్రైబర్ వెల్ఫేర్ గురుకులంలో 73 మందికి 71 మంది విద్యార్థులు పాస్ అయ్యా రు. ఈ గురుకులకు చెందిన రాహుల్ (569) మార్కులు సాధించి మం డలంలోనే టాపర్‌గా నిలిచాడు. పట్టణంలోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో రాఘవేందర్‌రెడ్డికి (557), దౌల్తాబాద్ మండలంలోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో చరణ్‌కు(546) మార్కులు సాధించాడు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో 55 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా 48 మంది ఉత్తీర్ణత సాధించిగా.. విజయలక్ష్మి (522) మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు.

ధారూరు మండలంలో 79శాతం ..

వైష్ణవి(523), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోమిన్‌కలాన్

లావణ్య(520), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుక్కింద

హర్షవర్ధన్(513) , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుక్కింద,

ధారూరు : ధారూరు మండల పరిధిలోని 8జిల్లా ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ లలో మొత్తం 79 శాతం ఉత్తీర్ణత సాధించారని ధారూరు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధారూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో 34మంది విద్యార్థులకు గాను 29మంది , తెలుగు మీడియంలో 18మందికి 11మంది , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 12మందికి 9మంది, కెరెళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13మందికి 11మంది, కుక్కింద జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాల తెలుగు మీడియంలో 34మందికి 29మంది, ఇంగ్లీష్ మీడియంలో 25మందికి 22మంది, మోమిన్‌కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 21మందికి 17మంది, నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో 29మందికి 17మంది, ఇంగ్లీష్ మీడియంలో 22మందికి 20 మంది, నాగసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీ డియంలో 11మందికి 8మంది, ఇంగ్లీష్ మీడియంలో 16మందికి 15 మంది, తరిగోపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18మందికి 12మంది, కేజీబీవీ పాఠశాలలో 39మందికి 33మంది ఉత్తీర్ణత సా ధించారు. ధారూరు మండలంలో మొత్తం 292 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 233మంది ఉత్తీర్ణత సాధించారు. మండల ఫస్ట్ టాఫర్ గా మోమిన్‌ఖుర్దు గ్రామానికి చెందిన వైష్ణవి(523), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోమిన్‌కలాన్, మండల సెకండ్ టాఫర్‌గా అవుసుపల్లి గ్రామా నికి చెందిన లావణ్య(520), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుక్కింద, థర్డ్ టాఫర్‌గా మున్నూర్ సోమారం గ్రామానికి చెందిన హర్షవర్ధన్(513), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుక్కింద విద్యార్థులు సాధించినట్లు ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

దౌల్తాబాద్‌లో 87.13 శాతం..

దౌల్తాబాద్ : దౌల్తాబాద్ మండలంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో లో 87.13 శాతం ఉత్తీర్ణత సాధించారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల గోఖఫస్లవాద్ 88 శాతం, జడ్పీహెచ్ఎస్ పాఠశాల చెల్లాపూర్‌లో 89 శా తం, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 75 శాతం, జడ్పీహెచ్ఎస్ పాఠశాల బాలంపేటలో 92 శాతం, జడ్పీహెచ్ఎస్ పాఠశాల దౌల్తాబాద్‌లో 91 శాతం, మేథడిస్ హైస్కూల్ చంద్రకల్‌లో 69 శాతం, కేజీవీబీ పాఠశాల దౌల్తాబాద్‌లో 79 శాతం ఉత్తీర్ణత సాధించారు. గోఖఫస్లవాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన నందినికి 506 మార్కులు, చెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన నాని వర ప్రసాద్ 499 మార్కులు సాధించారు.

బంట్వారం మండలంలో..

బంట్వారం : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 554 మార్కులు సాధించిన గొల్ల మధు ప్రియ మండల టాపర్‌గా నిలిచింది. ద్వితీయ స్థానంలో 504 మార్కులు టీజీఎంఎస్ విద్యార్థి అమూల్య సాధించింది. మొత్తం 281 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 181 మంది ఉత్తీర్ణులైట్లు ఎంఈవో వెంకటేశ్వర్‌రావు చెప్పారు.

కోట్‌పల్లి మండలంలో..

కోట్‌పల్లి మండలంలో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో చంద్రప్ప చెప్పారు. మొత్తం 187 విద్యార్థులు పరీక్ష రాయగా.. 145 మంది ఉత్తీర్ణత సాధించారు. కోట్‌పల్లి మండలం కేజీబీవీ విద్యార్థిని కాస్లాబాద్ హర్షిత 501 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. తరువాత వర్షితకు 495, సాయిచరణ్‌కు 480, సంగీతకు 473 మార్కులు సాధించారు.

మదుప్రియ (554)

కాస్లాబాద్ హర్షిత (501మార్కులు)

వర్షిత(495 మార్కులు)

దోమ మండలంలో 83 శాతం ...

సంధ్య(531)

అనిత(520)

దోమ : దోమ మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో వెంకట్ బుధవారం ఒక ప్రక టనలో తెలిపారు. దోమ మండల పరిధిలోని దోమ, బొంపల్లి, అయినా పూర్, మోత్కూర్, దాదాపూర్, దిర్సంపల్లి, బడెంపల్లి, కిష్టాపూర్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరైన 448 మంది విద్యార్థులకు 344 మంది ఉత్తీర్ణులై .. 83.17 శాతం ఉత్తీర్ణత సాధించారు. బడెంపల్లి పాఠశాల ప్రథమ స్థానంలో నిలువగా దిర్సంపల్లి పాఠశాల చివరి స్థానంలో నిలిచింది. దోమ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన సంధ్య 531 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. దాదాపూర్ పాఠశాలకు చెందిన అనిత 520 మార్కులతో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నదని ఆయన తెలిపారు.

మైనారిటీ గురుకులంలో 98.51శాతం ..

పరిగి : పరిగిలోని మైనారిటీ గురుకులం విద్యార్థులు పదవ తరగతిలో 98.51శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యా ధికారి ఎం.గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ గురు కులం విద్యార్థులు 67 మంది పరీక్షలకు హాజరవగా 66 మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. పరిగి మండల పరిధిలోని గురుకులాల్లో 89.06శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించా రని, అయిదు గురుకులాలకు చెందిన 329 మంది విద్యార్థుల కు 293 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంజేపీటీబీసీ బాలుర గురుకులానికి చెందిన విద్యార్థి చాకలి మణికుమార్ 569 మార్కులు సాధించారని తెలిపారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివిన విద్యార్థులు పదవ తరగతిలో 53.9శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మండల పరిధిలో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, మోడల్ స్కూల్‌కు చెందిన 614 మంది విద్యార్థులకు 331 మంది ఉత్తీర్ణులయ్యారు. జాఫర్‌పల్లి మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థిని హారిక 565 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

యాలాల మండల పరిధిలో 79.42 శాతం..

చైతన్య-526

పూజ-505

యాలాల్ : పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేట్ స్కూల్స్‌కు దీటుగా యాలాల మండల ప్రభుత్వ పాఠశాలల్లో ఆణిముత్యాలు మరోసారి తమ ప్రతిభను చాటాయి. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండల పరిధిలో 690 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 548 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 79.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. అగ్గనూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు చైతన్య 526 మార్కులు సాధించి మండల పరిధిలో మొదటి స్థానంలో నిలవగా, పూజ 505 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. మండల విద్యాధికారి రమేశ్, అగ్గనూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ విద్యార్థులను అభినందించారు.

పూడూరు మండల పరిధిలో..

పూడూరు : పూడూరు మండల పరిధిలోని చన్గోముల్ హైస్కూల్‌కు చెందిన వడ్ల అక్షర 562 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించగా, అదే పాఠశాలకు చెందిన సారా బేగం 545 మార్కులతో మండల ద్వితీయ స్థానం సాధించారు.

బషీరాబాద్ మండలంలో 60 శాతం ఉత్తీర్ణత

సలేహా-533

బషీరాబాద్ : పదో తరగతి ఫలితాల్లో బషీరాబాద్ మండలంలో 60 శాతం ఉత్తీర్ణత సాధించింది. బాలికల ఉన్నత పాఠశాల బషీరాబాద్‌కు చెందిన భావన 549 మార్కులతో మండల్ టాపర్ గా నిలిచింది. బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన సలేహా 533 మార్కులతో మండల రెండవ టాపర్‌గా నిలువగా, కేజీబీవీ పాఠశాలకు విద్యార్థిని నవనీత మూడవ స్థానం దక్కించుకుంది. అయితే పాఠశాలల వారీగా చూస్తే తెలంగాణ మాడల్ పాఠశాల 95.31 శాతంతో మొదటి స్థానంలో నిలువగా, 71.93 శాతంతో బాలికల ఉన్నత పాఠశాల రెండవ స్థానం దక్కించుకుంది. 68.42 శాతంతో జడ్పీహెచ్ఎస్ ఎక్మాయి పాఠశాల మూడవ స్థానం సోంతం చేసుకుంది.

– జీవన్గి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కేవలం మూగ్గురే ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో మూగ్గుర